క్లుప్తంగా

సెల్‌టవర్ నిర్మాణం ఆపేయాలని ఆందోళన


ఆందోళన చేస్తున్న వెల్లుల గ్రామస్తులు

మెట్‌పల్లిరూరల్: సెల్‌టవర్ నిర్మాణం ఆపేయాలని కోరుతూ మెట్‌పల్లి మండలం వెల్లులలో గ్రామస్తులు ఆందోళన చేపట్టారు. గ్రామంలోని తూములవాడ(పోచమ్మచింత) సమీపంలో రాజారెడ్డి అనే వ్యక్తికి చెందిన స్థలంలో సెల్‌టవర్ ఏర్పాటు పనులను శుక్రవారం గ్రామానికి చెందిన కొందరు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నివాస ప్రాంతాలకు దగ్గరగా సెల్‌టవర్ ఏర్పాటు చేస్తే రేడియేషన్ కారణంగా ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందన్నారు. అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడంలేదని ఆగ్రహించారు. సెల్‌టవర్ ఏర్పాటు నిర్ణయాన్ని తక్షణమే విరమించుకోవాలని, లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళనకు దిగుతామని గ్రామస్తులు తెలిపారు.

అంత్యక్రియల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ


శ్రీకర్ అంతిమయాత్రలో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

రాయికల్: మండలంలోని చింతలూరు గ్రామానికి చెందిన ముద్దం శ్రీకర్ రైలు ప్రమాదంలో మృతిచెందగా శుక్రవారం గ్రామంలో నిర్వహించిన అంతిమయాత్రలో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పాల్గొని సంతాపం వ్యక్తం చేశారు. అనంతరం ఒడ్డెలింగాపూర్‌లో ఇటీవల మరణించిన అల్లెపు స్వామి, చెర్లకొండాపూర్‌లో బెల్లల కీర్తి కృష్ణ కుటుంబాలను ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పరామర్శించారు. ఆయన వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోపి రాజిరెడ్డి, నాయకులు మండ రమేశ్, మహేందర్‌గౌడ్, జలపతి, దేవుని రమేశ్, దేవుని నారాయణ పాల్గొన్నారు.

ఎరువుల గోదాం నిర్మాణానికి భూమిపూజ


భూమిపూజ చేస్తున్న లోక బాపురెడ్డి

కథలాపూర్: మండలంలోని కలిగోటలో ఎరువుల గోదాం నిర్మాణానికి మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి శుక్రవారం భూమిపూజ చేశారు. భూషణరావుపేట సహకార సంఘం ఆధ్వర్యంలో 200 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాంను నిర్మిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ గోదాం నిర్మాణం పూర్తయితే రైతులకు సరిపడేలా ఎరువులు, విత్తనాలు ఎలప్పుడు అందుబాటులోకి వస్తాయన్నారు. కార్యక్రమంలో సీఈవో ఉక్కల అరుణ్, డైరెక్టర్లు గుండారపు గంగాధర్, శ్రీకాంత్‌రెడ్డి, అనంతరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

గ్రంథాలయాల వారోత్సవాలు ప్రారంభం


గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన

జగిత్యాలటౌన్: జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను జిల్లా గ్రంథాలయంలో జిల్లా వయోజన విద్య ప్రాజెక్ట్ అధికారి శ్రీనివాస్ శుక్రవారం ప్రారంభించారు. వారోత్సవాల్లో భాగంగా వివిధ పోటీ పరీక్షల పుస్తకాల ప్రదర్శన ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో గ్రంథపాలకురాలు శకుంతల, సరోజన, అనిత, తరంగిణి, సిబ్బంది పాల్గొన్నారు.

డీఎస్పీకి సన్మానం

కోరుట్ల: మెట్‌పల్లి డీఎస్పీగా బాధ్యతలు తీసుకున్న ఏ.రాములును ఆల్ ఇండియా అంబేడ్కర్ సంఘం నాయకులు శుక్రవారం మెట్‌పల్లిలోని డీఎస్పీ కార్యాలయంలో సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు బలిజ రాజారెడ్డి, ఉయ్యాల శోభన్, కౌన్సిలర్ మోర్తాడ్ లక్ష్మీనారాయణ, శ్రీధర్, నారాయణ,హన్మాండ్లు,బద్ది మురళి,తదితరులు పాల్గొన్నారు.

మిత్రుడికి ఆర్థికసాయం

సారంగాపూర్: నడవలేని స్థితిలో ఉన్న చిన్ననాటి మిత్రుడికి తోటి స్నేహితులంతా కలిసి శుక్రవారం రూ.25 వేలు ఆర్థికసాయం అందజేశారు. సారంగాపూర్‌లోని ఆసాల జయ–గంగారాం కొడుకు ఆసా ఐలయ్య అనారోగ్యంతో బాధపడుతున్నాడు. చికిత్సకు డబ్బులు లేక నడవలేని పరిస్థితికి చేరాడు. దీంతో స్నేహితులంతా కలిసి రూ.25 వేల ఆర్థికసాయం అందించి తమ స్నేహాన్ని చాటుకున్నారు.

ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు

ఘనంగా కరికొండ లక్ష్మీనృసింహస్వామి జాతర

కథలాపూర్: మండలంలోని భూషణరావుపేటలో కరికొండ లక్ష్మీనృసింహస్వామి జాతర శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గుట్టపై ఉన్న ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారి కల్యాణం జరిపించారు. అనంతరం జాతర ఉత్సవాలకు హాజరైన భక్తులకు నిర్వాహకులు అన్నదానం చేశారు.

ఘనంగా గోవర్ధనగిరి పూజ

మెట్‌పల్లిరూరల్: మెట్‌పల్లి మండలం పెద్దాపూర్ శివారులోని ఇస్కాన్ ఆలయంలో గోవర్ధనగిరి పూజ ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా శుక్రవారం ఆలయంలో అన్నకూటమితో గోవర్ధన గిరిని ఏర్పాటు చేసి వివిధ రకాల పండ్లు,కూరగాయలతో గిరిని అలంకరించారు.ప్రత్యేక పూజలు చేసి, స్వామివారికి 108 రకాల నైవేద్యాలు సమర్పించారు.

సామూహిక సత్యనారాయణ వ్రతాలు

కోరుట్ల రూరల్: మండలంలోని వెంకటాపూర్ గ్రామ శివారులోని గుట్టపై గల వేంకటేశ్వర ఆలయ బ్రంహోత్సవాల్లో భాగంగా కార్తీక పౌర్ణమి సందర్భంగా శుక్రవారం సామూహిక సత్యనారాయణ వ్రతాలు నిర్వహించారు.స్వామి వారికి ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు చేశారు. భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు జువ్వాడి కృష్ణారావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చేర్మెన్ అంజిరెడ్డి, నాయకులు సత్యం రావు, బర్కం నర్సయ్య,రవీందర్ రెడ్డి, ఆలయ ఈఓ విక్రమ్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

కలిగోటలో..

కథలాపూర్: మండలంలోని కలిగోటలో శ్రీ సత్యనారాయణస్వామి జాతర శుక్రవారం వైభవంగా నిర్వహించారు. ఆలయ ఆవరణలో సత్యనారాయ స్వామి వ్రతాలను భక్తులు నిర్వహించారు. భక్తులకు గ్రామస్తులు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, లోక బాపురెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు

జగిత్యాలరూరల్: కార్తీకమాసం పురస్కరించుకుని జగిత్యాల రూరల్ మండలంలోని ఆలయాల్లో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. జగిత్యాల రూరల్ మండలం పొలాస గ్రామంలోని శ్రీ పౌలస్తేశ్వరస్వామి దేవాయలం, సహస్త్ర వెయ్యి లింగాల దేవాలయం, లక్ష్మీపూర్‌లోని వెంకటేశ్వరస్వామి దేవాలయం, పొరండ్లలోని శ్రీ రామలింగేశ్వరస్వామి దేవాలయం, తిమ్మాపూర్ శివారులోని చిన్నగట్టు ఆలయంలో, మహిళలు పెద్ద ఎత్తున ప్రత్యేక పూజలు నిర్వహించారు.

సాయిబాబా ఆలయంలో పూజలు

రాయికల్: మండలంలోని ఇటిక్యాల సాయిబాబా ఆలయంలో శుక్రవారం పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాయికల్‌లోని చెన్నకేశవనాథ ఆలయంలో సామూహిక సత్యనారాయణ వ్రతాలు నిర్వహించారు.

సారంగాపూర్: కార్తీక పౌర్ణమిని పురస్కరించుకని సారంగాపూర్, బీర్‌పూర్ మండలాల్లోని అన్ని గ్రామాల్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు ఆలయాల్లో కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆలయాల్లో దీపాలంకరణ నిర్వహించారు.


వాల్గొండ శ్రీ రామలింగేశ్వర ఆలయంలో దీపాలు వెలిగిస్తున్న భక్తులు

కథలాపూర్: మండలంలోని సిరికొండ, భూషణరావుపేట, చింతకుంట, గంభీర్‌పూర్, కథలాపూర్, దుంపేట గ్రామాల్లోని దేవాలయాల్లో శుక్రవారం రాత్రి కార్తీక పౌర్ణమి దీపోత్సవం వేడుకలు భక్తులు ఘనంగా నిర్వహించారు. మహిళలు ప్రత్యేకంగా పూజలు చేసి దేవాలయాల్లో దీపాలు వెలిగించారు.

మల్లాపూర్ : మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో శుక్రవారం వేకువజాము నుంచే కార్తీక పౌర్ణమి పురస్కరించుకుని పలు ఆలయాలతో పాటు ఇళ్లల్లోని తులసీమాత గద్దెల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయాల్లో, ప్రతి ఇంటి ఆవరణలో కార్తీక దీపాలు వెలగించి పూజలు చేశారు.


సారంగాపూర్‌లో పూజలు చేస్తున్న భక్తులు


భూషణ్‌రావుపేటలో స్వామివారి కల్యాణం జరిపిస్తున్న అర్చకులు


కోరుట్లలో సామూహిక సత్యనారాయణ వ్రతాలు


మెట్‌పల్లి రూరల్: స్వామికి 108 నైవేద్యాలు సమర్పణ


పౌలస్తేశ్వర స్వామి ఆలయంలో భక్తుల పూజలు


సిరికొండ మహాదేవస్వామి ఆలయంలో దీపాలు వెలిగిస్తున్న భక్తులు


రాయికల్ చెన్నకేశవ ఆలయంలో సామూహిక వ్రతాలు


ధర్మపురిలో స్వామివారిని దర్శించుకుంటున్న విప్, అధికారులు

జోనల్ స్థాయి క్రీడల్లో గురుకుల విద్యార్థుల ప్రతిభ

మేడిపల్లి: తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో బాసర జోన్ పరిధిలోని ముథోల్ వేదికగా నవంబర్ 11నుండి 14 తేదీ జరిగిన 10వ జోనల్ స్థాయి క్రీడల్లో మేడిపల్లి గురుకుల విద్యార్థులు సత్తా చాటినట్లు ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్‌రావు తెలిపారు. హ్యాండ్ బాల్ అండర్– 17,19 విభాగంలో ప్రథమ స్థానం. టెన్నికాయిట్ అండర్– 17,19 విభాగంలో ప్రథమ స్థానం, చెస్ అండర్– 14,19 విభాగంలో ప్రథమ స్థానం, క్యారం అండర్– 14 విభాగంలో ప్రథమ స్థానం, ఖోఖో అండర్– 19 విభాగంలో ద్వితీయ స్థానంలో నిలిచారు. బాల్ బ్యాట్మింటన్ అండర్– 17 విభాగంలో ప్రథమ స్థానం. కబడ్డీ అండర్– 19, అథ్లెటిక్స్ అండర్– 19 విభాగంలో నవదీప్ స్కూల్ కెప్టెన్ ఓవరాల్ ఛాంపియన్లుగా నిలిచినట్లు పీఈటీ నిరంజన్ తెలిపారు.


ట్రోఫీలతో విద్యార్థులు

రాష్ట్రస్థాయి బేస్‌బాల్ పోటీలకు గోవిందారం విద్యార్థులు ఎంపిక

భీమారం మండలంలోని గోవిందారం విద్యార్థులు సంతోష్, రాంచరణ్ అండర్ –17 విభాగంలో రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు పాఠశాల హెచ్‌ఎం హుస్సేన్ తెలిపారు.

గురునానక్ జయంతి వేడుకలు

జగిత్యాలటౌన్: గురునానక్ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం జగిత్యాల తహసీల్ చౌరస్తాలో భారత్ సురక్షా సమితి నాయకులు గురునానక్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. వినయం, సేవాభావంతో జీవితాన్ని గడపాలని చెప్పిన కార్యక్రుమంలో భారత్ సురక్షా సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏసీఎస్ రాజు నాయకులు అక్కినపెల్లి కాశీనాథం, సింగం గంగాధర్, నరేందుల శ్రీనివాస్, బండారి మల్లికార్జున్, అంజన్న తదితరులు పాల్గొన్నారు.

సిక్ కమిటీ ఆధ్వర్యంలో..

గురునానక్ జయంతి సందర్భంగా శుక్రవారం జగిత్యాల పట్టణం టీఆర్‌నగర్ సిక్ కమిటీ ఆధ్వర్యంలో గురునానక్‌కు నివాళి అర్పించారు. కార్యక్రమంలో సిక్ కమిటీ సభ్యులు సర్దార్ ప్రేంసింగ్, సర్దార్ రాజు సింగ్, రమేశ్ సింగ్, ఉదయ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.పాల్గొన్నారు.

మెట్‌పల్లి: పట్టణంలోని ఆదర్శనగర్ గురుద్వార్‌లో శుక్రవారం సిక్కు మత వ్యవస్థాపకులు గురునానక్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిక్కులు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు జెట్టి లింగం, మండలాధ్యక్షుడు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ మార్గం గంగాధర్‌లతో పాటు చరణ్‌సింగ్, జ్వాలాసింగ్, జాస్పల్‌సింగ్, బల్బీర్‌సింగ్ పాల్గొన్నారు.

భయం భయంగా చదువులు

కథలాపూర్: మండలంలోని దూలూర్‌లో అంగన్‌వాడీ కేంద్రం శిథిలావస్థలో ఉన్న భవనంలో నిర్వహిస్తున్నారు. గది పైకప్పు పెచ్చులూడి కింద పడుతుండటంతో చిన్నారులు, వారి తల్లిదండ్రులు ఎప్పుడు కూలిపోతుందోనని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. పాలకులు, అధికారులు దృష్టిసారించి అంగన్‌వాడీ కేంద్రం కోసం పక్కా భవనం నిర్మించాలని గ్రామస్తులు కోరుతున్నారు.



సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
హైమాదీబేగం,ఐసీడీఎస్ సూపర్‌వైజర్,కథలాపూర్ సెల్ నంబర్: 9908867865

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్: 9705346639, 9440061630, 9705346643

ఆలయ అభివృద్ధికి దాతల విరాళం


విరాళం అందిస్తున్న విప్ ఆది శ్రీనివాస్, దాతలు

మేడిపల్లి: భీమారం మండల కేంద్రంలోని శ్రీ లొంక వెంకట లక్ష్మీనరసింహ స్వామి ఆలయానికి దాతలు విరాళాలు అందజేశారు. వేములవాడ ఎమ్మెల్యే, విప్ ఆది శ్రీనివాస్ జాతరలో పాల్గొని మెట్లదారి అభివృద్ధికి రూ.51 వేలు విరాళం అందజేశారు. భీమారం మాజీ సర్పంచ్ ఉత్కం శంకర్ గుడి మెట్లకోసం రూ.51వేలు అందించారు. అలాగే మరికొందరు విరాళాలు అందజేశారు.

చెక్కులు అందజేత

మండలంలోని కొండాపూర్‌లో పలువురికి మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు మండల బీసీ సెల్ అధ్యక్షుడు మరిపెల్లి స్వామిగౌడ్ అందజేశారు.

మార్కెట్ యార్డుల బలోపేతానికి కృషి చేయాలి


మార్కెట్ చైర్మన్‌ను సన్మానిస్తున్న నాయకులు

మల్లాపూర్/మెట్‌పల్లి : నూతన మార్కెట్ కమిటీచైర్మన్లు, పాలకవర్గ సభ్యులు మార్కెట్‌యార్డుల బలోపేతానికి కృషి చేయాలని పీసీసీ డెలిగేట్ సభ్యుడు కల్వకుంట్ల సుజిత్‌రావు అన్నారు. శుక్రవారం మెట్‌పల్లి మార్కెట్ చైర్మన్ కూన గోవర్ధన్‌ను కాంగ్రెస్ ఫిషర్మెన్ కమిటీ మల్లాపూర్ మండల అధ్యక్షుడు రొడ్డ రాజుతో కలిసి సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు తోట ప్రసాద్, దొనికెల నవీన్, దోమకొండ రమేశ్, ఆగ సురేశ్ పాల్గొన్నారు.

బాక్సింగ్‌లో జిల్లావాసికి గోల్డ్‌మెడల్

జగిత్యాల: గొల్లపల్లి మండలం దమ్మన్నపేట గ్రామానికి చెందిన సీఐఎస్‌ఎఫ్ జవాన్ సీనియర్ బాక్సింగ్ క్రీడాకారుడు పాదం మహేందర్ తమిళనాడులోని శివగంగ పట్టణంలో జరిగిన సౌత్‌జోన్ చాంపియన్ షిప్‌లో గోల్డ్‌మెడల్ సాధించారు. డిసెంబర్‌లో జరిగే ఆలిండియా ఇంటర్ సెక్టార్ బాక్సింగ్ చాంపియన్ షిప్‌లకు ఎంపికయ్యారు.ఈ సందర్భంగా మహేందర్‌ను తెలంగాణ బాక్సింగ్ ఫెడరేషన్ సెక్రటరీ రవీందర్, మిట్టూరి మైసూర్, వేణుగోపాల్, శ్రీనివాస్, జలపతి, రాజేందర్, మహిపాల్, పాదం తిరుపతి తదితరులు అభినందించారు.


గోల్డ్‌మెడల్ సాధించిన పాదం మహేందర్

ప్రయాణికుల మెప్పు పొందేలా నడుచుకోవాలి

మెట్‌పల్లి: ప్రయాణికుల మెప్పు పొందేలా సిబ్బంది నడుచుకోవాలని ఆర్టీసీ డీఎం దేవరాజ్ సూచించారు. ప్రయాణికుల దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఆయన ప్రయాణికులకు పూలు, స్వీట్లు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రయాణికుల ఆదరణ మీదనే సంస్థ ఉనికి ఆధారపడి ఉందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని వారికి అసౌకర్యం కలిగించకుండా సిబ్బంది గమ్యస్థానాలకు చేర్చాలని సూచించారు. అంతకు ముందు డిపోలో జరిగిన డయల్ యువర్ డీఎం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

అయ్యప్ప దీక్షాపరులకు బిక్ష ప్రారంభం

రాయికల్: పట్టణంలోని అయ్యప్పస్వామి ఆలయంలో సాయప్ప ట్రస్ట్ ఆధ్వర్యంలో అయ్యప్పస్వామి దీక్షాపరులకు సంక్రాంతి వరకు ఏర్పాటు చేసిన బిక్ష, అల్పాహారం శుక్రవారం సాయప్ప ట్రస్ట్ చైర్మన్ నివేదిత కృష్ణారావు ప్రారంభించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ హిమవంతరావు, మున్సిపల్ చైర్మన్ మోర హన్మండ్లు, వైస్ చైర్మన్ రమాదేవి, సభ్యులు పాల్గొన్నారు.

ఆర్టీసీ అద్దం పగలగొట్టిన యువకుడు

కోరుట్లరూరల్: మండలంలోని పైడిమడుగు గ్రామంలో మద్యం మత్తులో ఓ యువకుడు ఆర్టీసీ డ్రైవర్ పురుషోత్తం పై దాడికి యత్నించడంతో పాటు బస్సు అద్దం పగులగొట్టి హంగామా చేశాడు. పోలీసుల వివరాలు.. ఆర్టీసీ బస్సు కోరుట్ల నుంచి పైడిమడుగు మీదుగా రాయకల్ వెళ్తోంది. పైడిమడుగు బస్టాండ్‌లో డ్రైవర్ ప్రయాణికులను ఎక్కించుకుని వెళ్తుండగా ప్రశాంత్ అనే యువకుడు బైక్‌పై బస్సును ఓవర్‌టేక్ చేసి అడ్డంగా వాహనం పెట్టాడు. బస్సును తనపైకి తీసుకువచ్చావని డ్రైవర్‌పై దాడికి యత్నించటంతో పాటు బస్సు అద్దాన్ని పగులగొట్టాడు. డ్రైవర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా, వారు ఘటన స్థలానికి వచ్చే లోపు పరారయ్యాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

సమాచారం..

విద్యుత్ సరఫరా నిలిపివేత

జగిత్యాలరూరల్: జిల్లా కేంద్రంలోని టౌన్–1 సెక్షన్ 33 కేవీ సబ్‌స్టేషన్ పరిధిలోని గోవింద్‌పల్లి చౌరస్తా, అభ్యాస స్కూల్, బచ్‌పన్ స్కూల్, భాగ్యనగర్ ఏరియాల్లో శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు డీఈఈ రాజిరెడ్డి తెలిపారు.

పొరండ్ల సబ్‌స్టేషన్ పరిధిలో..

జగిత్యాల రూరల్ మండలం పొరండ్ల సబ్‌స్టేషన్ పరిధిలోని పొరండ్ల, బాలపల్లి, కన్నాపూర్, కండ్లపల్లి, హన్మాజీపేట గ్రామాల్లో శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఏఈ సుందర్ తెలిపారు.

ఉపాధిహామీ పనులపై నేడు ప్రజావేదిక

సారంగాపూర్: మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఉదయం 8 గంటలకు గ్రామాల్లో ఉపాధిహామీ పనులపై సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో గంగాధర్ తెలిపారు.

జ్యోతక్క కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

మెట్‌పల్లి: మాజీ ఎమ్మెల్యే కొమొరెడ్డి జ్యోతక్క కుటుంబాన్ని శుక్రవారం జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా జ్యోతక్కకు నివాళి అర్పించి ఆమె కుమారులు కరం, విజయ్‌అజాద్, కపిల్‌లను ఓదార్చారు. నియోజకవర్గ అభివృద్ధికి రామ్‌లుతో పాటు జ్యోతక్క ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు.

కొనుగోలు కేంద్రం సందర్శించిన డీఎస్పీ

పెగడపల్లి: మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జగిత్యాల డీఎస్పీ రఘుచందర్ శుక్రవారం సందర్శించారు. ధాన్యం తూకం చేసే యంత్రాలను తనిఖీ చేసి తూకంలో అవకతవకలకు పాల్పడితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. రైతులను ఇబ్బందులు లేకుండా సజావుగా కొనుగోలు చేయాలని నిర్వాహకులను కోరారు. ఆయన వెంట మల్యాల సీఐ రవి, ఎస్సై రవికిరణ్, సీఈవో గోపాల్‌రెడ్డి, సిబ్బంది ఉన్నారు.